# విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు..

- నూతన ప్రభుత్వం గత పాలకుల తప్పిదాలు చేయొద్దు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం



**కొత్తగూడెం, జనవరి29(కెరటం ప్రతినిధి)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు, వేలాది మంది గా విద్యార్థులు హాజరయ్యారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల నుండి నూతన కలెక్టరేట్ భవనం వరకు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లోనికి అనుమతించాలని నినాదాలు చేయడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉన్నత విద్యలో టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యూషన్ ఫీజు,మెస్ ఫీజులు రావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ ,10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని, జిల్లాలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ములకలపల్లి సుజాత నగర్ కొత్తగూడెం మండల కేంద్రాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు మెమొరాండం అందజేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్, బయ్యా అభిమన్యు,కె సందీప్,బి అభిమిత్ర, జిల్లా సహాయ కార్యదర్శి మంద నాగకృష్ణ, జిల్లా నాయకులు యశ్వంత్,రామ్ చరణ్,ప్రవీణ్, పవన్,చరణ్, భవాని,సుధీర్ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి సాగర్, నాయకులు నిఖిల్,ప్రణయ్,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





## కొత్తగూడెం డయాలసిస్ సెంటర్‌కు రూ.10 లక్షల నిధుల మంజూరు

**మంజూరి చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**కొత్తగూడెం, జనవరి29(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్ లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరి చేశారు. వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్లో కిడ్నీ జబ్బుతో బాధపడుతూ డయాలసిస్ చేయించు కోవడానికి వచ్చే బాధితులకు సరిపడా బెడ్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం కేవలం ఐదు బెడ్స్ మాత్రమే ఉండడంతో తక్షణ వైద్యం పొందాల్సిన బాధితులు సకాలంలో వైద్య అందక ప్రాణాలు విడుస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రకారం వరుస క్రమంలో ఉన్న వారు చికిత్స పొందాలి అంటే ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిలో ఒకరు చనిపోతే తప్ప మరొకరికి అవకాశం దొరకడం లేదు. ఈ విషయమై ఇటీవల కొందరు డయాలసిస్ అవసరమైన కిడ్నీ వ్యాధి బాధితులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎంపీ రవిచంద్ర స్థానిక ఆసుపత్రి సూపర్డెంట్ కుమారస్వామితో మాట్లాడి డయాలసిస్ సేవలు మెరుగుపరిచేందుకు , మరి కొంతమందికి తక్షణ వైద్యం అందేందుకు అవసరమైన పనులతో కూడిన ఎస్టిమేషన్ అందజేయాలని కోరారు. ఆసుపత్రి సూపర్డెంట్ కుమారస్వామి అందించిన ఎస్టిమేషన్ అనుసరించి తన ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరీ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు మంజూరి ధ్రువపత్రాలను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్ర కు కిడ్నీ జబ్బు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**కొత్తగూడెం, జనవరి29(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, వెంకటేశ్వర కాలనీ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆధీనములో ఉన్న యస్.సి. కార్పోరేషన్ భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 1985 సం.లో కొత్తగూడెం మండలం, చుంచుపల్లి గ్రామ పంచాయతీ, వెంకటేశ్వర కాలనీ నందు సుమారు 24 ఎస్సీ దళిత కుటుంబాలను ఒక సొసైటిగా ఏర్పాటు చేసి వీరికి జీవనోపాధి కొరకై సుమారు ఆరున్నర ఎకరాల భూమిని పట్టాలు మంజూరు చేసి అట్టి భూములలో కోళ్ళ ఫారంలు ఏర్పాటు చేసి కోళ్ళను ప్రభుత్వం ద్వారా ఇచ్చి దళిత కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దోహద పడ్డారు. అలా కొన్ని రోజులు నడిచిన కోళ్ళ ఫారంలు మూతపడ్డాయి, ప్రస్తుతం యస్.సి. కార్పోరేషన్ భూములు కబ్జాకు గురౌతున్నాయి. ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అట్టి భూములలో ప్లాట్లు చేసి విక్రయించడానికి ప్రయత్నించుచున్నారు. కబ్జాకు గురవుతున్న ఆ భూమినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మళ్లీ నిరుపేద యస్.సి. దళిత కుటుంబాల అభివృద్ధి కొరకు సొసైటీగా ఏర్పాటు చేసి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు పెట్టి వారికి జీవనోపాధి కల్పించాలి లేదా నిరుపేద ఎస్సీ లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల కాలనీ నిర్మించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.







## పారదర్శకంగా ఐఎన్‌టియూసి కమిటీలు

**కొత్తగూడెం, జనవరి29(కెరటం ప్రతినిధి)**

ఆల్ ఇండియా ఐఎన్టియూసి ప్రెసిడెంట్ డా .జి.సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, నాయకత్వంలో కమిటీల ఎన్నిక పారదర్శకంగా జరిగినవని పలువురి ఐఎన్టియూసి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రుద్రంపూర్ నందు ఏర్పాటుచేసిన ఐఎన్టియూసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. గత నెలలో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐఎన్టీయూసీ గెలుపునకు విశేష కృషి చేసిన నాయకులకే ఏరియా నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందన్నారు. కమిటీల విషయంలో కార్మికులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరుగుచున్నదని, కమిటీల విషయంలో కొంతమంది చేసే దుష్ప్రచారాన్ని మానుకొని యూనియన్ బలోపేతానికి కల్సికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి నాయకులు గోపు కుమార్ స్వామి, ఈ.మోహన్ రెడ్డి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు,ఎం.డి. సత్తార్ పాష, భీముడు, కుమారస్వామి, నరసింహారా వు, కొప్పుల కుమార్, వీరస్వామి, రమేష్, మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నడికుడి వేణుగోపాల్‌కు
# డా. బి.సి రాయ్ అవార్డు

- ఆరు నెలల వ్యవధిలో మూడో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు
- వైద్య రంగంలో అత్యుత్తమ సేవలు, సామాజిక సేవకు దక్కిన సత్కారం..
- అవార్డులు అదనపు బాధ్యతతో జోడించే రివార్డులు
- సమాజం నుంచి పొందిన దానిని తిరిగి చెల్లించాలన్నదే నా నినాదం
- ప్రముఖ అనస్థీషియా వైద్య నిపుణులు, క్రిటికల్ కేర్, పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వేణుగోపాల్




**కొత్తగూడెం, జవనరి29(కెరటం ప్రతినిధి)**

ప్రముఖ అనస్థీషియా వైద్య నిపుణులు, క్రిటికల్ కేర్, పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వేణుగోపాల్‌కు వైద్య రంగంలో అత్యుత్తమ సేవలకు, ఈఎస్‌పి, కోవిడ్ టైమ్స్‌లో - మెట్రోపాలిటన్ నగరాలు, పట్టణాల్లోని ప్రజల అవసరాలను తీర్చడంలో భాగంగా వైద్య రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు డాక్టర్ బి.సి రాయ్ అవార్డు -2024 లభించింది. కాగా 6 నెలల వ్యవధిలో 3వ అవార్డులు దక్కడం విశేషం. ఈ సందర్భంగా ప్రముఖ అనస్థీషియా వైద్య నిపుణులు, క్రిటికల్ కేర్, పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ అవార్డులు రావడంలో ప్రైడ్ ఇండియా ఎన్‌జివో, గాజుల శ్రీనివాసరావు టీమ్ చాలా మందిలో తనను గుర్తించినందుకు, తనను నమ్మి, తనపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. అవార్డులు అంటే అదనపు ఇంధనం అని, అదనపు బాధ్యతతో జోడించే రివార్డులు అని తెలిపారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని, వైద్య రంగంలో నిరుపేదలకు, సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వైద్యాన్ని సైతం వారి చెంతకు చేర్చేలా కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సుజాత నగర్ బ్రాంచ్‌ను సైతం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని, రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలను అందజేస్తామని తెలిపారు. తన సేవలను గుర్తించి ప్రతిష్టా త్మక బి.సి రాయ్ అవార్డు అందజేసిన ప్రైడ్ ఇండి యా ఎన్‌జివో, గాజుల శ్రీనివాసరావు టీమ్ సభ్యుల కు డాక్టర్ నడికుడి వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.









## మండల స్థాయి ఎల్టా
# పోటీ పరీక్షలు విజయవంతం

**ఎల్ట జిల్లా కోఆర్డినేటర్ షేక్ దస్తగిరి**

**కొత్తగూడెం, జవనరి29(కెరటం ప్రతినిధి)**

ఎల్టా- ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా నేడు అన్ని మండల కేంద్రాలలో పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు భద్రాద్రి జిల్లా కోఆర్డినేటర్ షేక్ దస్తగిరి తెలిపారు. స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలను ప్రకటించారు. ఫిబ్రవరి 13న జిల్లా స్తాయి పోటీ పరీక్షలు జరుగనున్నాయి. జిల్లా విధ్యాశాఖాదికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ఎల్టా జిల్లా కోఆర్డినేటర్ షేక్ దస్తగిరి, జిల్లా ప్రదాన కార్యదర్శి ప్రభాకర్‌లు తెలిపారు.



## జెడ్పీ చైర్మన్‌కు సత్కరించిన కొల్లు పద్మ

**కొత్తగూడెం, జనవరి29(కెరటం ప్రతినిధి)**

లక్ష్మిదేవిపల్లి మండల ఎంపీపీ భూక్యా సోనా అద్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నూతనంగా ఎన్నికైన జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌ని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ ఆద్వర్యంలో ఎంపీటీసీలు అందరు కలిసి ఘనంగా పూల బోకేలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు శిరీష, బద్రమ్మ, బాబూరావు, సర్పంచ్ లు తాటి పద్మ, భూక్యా పద్మ, కవిత,అనూష,నరేష్, గ్లోబల్, చంద్రశేఖర్, అదికారులు ఎంపీడీవో రమేష్ ,సూపర్డెంట్ అంకుబాబు ,సీడీపీఓ కనకదుర్గ, ఎయిలు రఘురామయ్య,సేవాలాలు, వెంకటస్వామి, ఆర్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## పాల్వంచలో ఘనంగా
## నాగా సీతారాములు పుట్టిన రోజు వేడుకలు

**కొత్తగూడెం, జవనరి29(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్ ఆధ్వర్యంలో టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన నాయకులు ఓలపల్లి రాంబాబు, మైనార్టీ నాయకులు సత్తార్, పట్టణ కాంగ్రెస్ నాయకులు డిష్ నాగేశ్వరరావు, ధర్మసౌత్ ఉపేందర్ నాయక్, యంగ్ బాయ్స్ యూత్ తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపైనా

# చట్టరీత్యా చర్యలు

### సత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య



- రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిది
- నిద్ర మత్తు, అలసటతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాల నడపకూడదు
- అతివేగంతో వాహనాలు నడుపడం చాలా ప్రమాదం
- సత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య
- చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు
- విద్యార్థులకు రహదారి భద్రత- అవగాహన సదస్సు
- ఉపాధ్యాయులు, విద్యార్థులచే రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించిన వెంకట పుల్లయ్య



**కొత్తగూడెం, జనవరి29(కెరటం ప్రతినిధి)**

మైనర్లు(18 సంవత్సరాల లోపు పిల్లలు) వాహనాలను నడపడం వలన వారి ప్రాణానికి, తోటి రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పేనని తెలియజేస్తూ.. ఒక వేళ వాహనాలను నడిపినట్లైతే మైనర్ల పైన అదేవిధంగా తల్లి దండ్రులపైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. సోమవారం నాడు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండలంలోని చింతగూడెం (ముత్తగూడెం) లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు కావేటి మోహన రావు అధ్యక్షతన రహదారి భద్రత- అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, తద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయిన లేదా అంగవైకల్యం చెందిన ఆయా కుటుంబాలలోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదని తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించే వారు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీటు బెల్టును పెట్టుకొని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం మత్తు, నిద్ర మత్తులో, అలసటతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాల నడపకూడదన్నారు. ఆ సందర్భంలో మానసిక పరిస్థితి తను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి.. రోడ్డు ప్రమాదాలకు కారకుడై తనతో పాటు తోటి రోడ్డు వినియోగదారుల విలువైన ప్రాణాలను బలిదీస్తున్నారని, తద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులకు తీరని వ్యధని మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మూల మలుపులు వద్ద వేగం తగ్గించి హార్న్‌ను ఉపయోగించాలని, ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేయరాదని తెలిపారు. ఓవర్ టేక్ చేయునప్పుడు, రోడ్డు ఒక వైపు నుండి మరొక వైపునకు దాటునప్పుడు మిగిలిన వాహనాల వేగాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అతివేగంతో వాహనాలు నడుపడం చాలా ప్రమాదం అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదం చనిపోతే ఆ కుటుంబానికే కాకుండా దేశానికి మానవ వనరుల రూపంలో ఎంతో నష్టం జరుగుతుందన్నారు. పాదచారులు, సైకిళ్లు తొక్కేవారు కూడా రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారని, బలవుతున్నారని అందువలన రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు మాట్లాడుతూ.. సమయం కంటే ప్రాణం చాలా విలువైనదని, అందువలన రోడ్డు భద్రతా నియమాలు తూ.చ.తప్పకుండా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తదనంతరం ఉపాధ్యాయు లు, విద్యార్థులచే రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావేటి మోహన రావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వర్గ వాటికలో 'అత్యాధునిక మార్చురీ' ప్రారంభం



**హైదరాబాద్, జనవరి 2024:**

తిరుమలగిరిలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న పర్యావరణ అనుకూల శ్మశాన వాటికలో అత్యాధునిక మార్చురీని ఎంసీఈఎంఈ కమాండెంట్, లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిదానా సోమవారం ప్రారంభించారు. ఈ మార్చురీకి నాలుగు మృతదేహాలను భద్రపరిచే సామర్థ్యం కలదు. తెలంగాణ ప్రభుత్వం, స్వర్గ వాటిక ట్రస్ట్ మధ్య సహకారంతో నడుస్తుంది. ఈ సందర్భంగా స్వర్గ వాటిక వ్యవస్థాపక ట్రస్టీ, అధ్యక్షులు సురేందర్ పాల్ సింగ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మూడు మాన్యువల్ చితిల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వాటిలో ఒకటి మహా ప్రస్థానం వద్ద ఉన్న దానితో సమానంగానూ పెద్దదిగానూ ఉంటుందన్నారు. అదనంగా ఈసీజీ, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, సీబీసీ, హెచ్ బీ ఏ1సీ, ఛాతీ ఎక్స్-రేలు వంటి ఖర్చుతో కూడుకున్న ఆరోగ్య పరీక్షలు అందించే ఎనీ టైమ్ క్లినిక్ (ఏటీసీ)ని ప్రారంభించేందుకు కూడా ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. ఈ ఏటీసీలో మార్కెట్ ధరలో 10 నుంచి 20 శాతం మాత్రమే చార్జ్ చేయనున్నామని పేర్కొన్నారు. మార్చురీ ఖర్చు సుమారు 20 లక్షలు, పరికరాలు, సివిల్ పనులకు ట్రస్టీ రామ్ గోయల్, జనరేటర్ బ్యాకప్ కోసం ట్రస్టీ జేసీ జోధాని, సీసీటీవీ కోసం ట్రస్టీ జయంత్ జైన్ ఉదారంగా విరాళాలు అందించారని తెలిపారు. పర్యావరణ అనుకూలంగా ఉండాలన్న ఉద్దేశంతో దశాబ్ద కాలంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ గ్రీన్ హెవెన్ పర్యావరణ అనుకూల విధానాలు, పరిశుభ్రత, విస్తారమైన పార్కింగ్ స్థలం, ఆధ్యాత్మిక వేద అభ్యాసాలకు కట్టుబడి ఉండటం వల్ల పర్యావరణ స్పృహ కలిగిన స్టీవార్డ్‌గా స్వర్గ వాటిక ఖ్యాతిని పటిష్టం చేసిందన్నారు.

ఈ స్వర్గ వాటికలో దహన సంస్కారాల కోసం గోకాష్ట (గోమాయ్‌తో తయారు చేసిన లకడి గోబర్ ఆఫ్ దేశీ జాతి ఆవు/ఎద్దు)ను ఉపయోగించడంతో పర్యావరణ మైలురాయిని సాధించిందన్నారు. ఈ పద్ధతి సంప్రదాయ కలపతో పోలిస్తే అత్యుత్తమ బర్నింగ్ కెపాసిటీతో గోబార్ లాగ్‌లను ఉపయోగిస్తుందని తెలిపారు. ఇది పశువుల మేతకు సపోర్ట్‌గా ఉంటుందన్నారు. రోజులో 40 గోమాష్‌ల వరకు ప్రయోజనం పొందుతుందన్నారు. ఆధునిక ఎల్ పీ జీ, గ్యాసిఫైడ్ ఫర్నేసులు, సహజ పైర్ల కోసం కాస్ట్ ఇనుప ఉక్కు నిర్మాణంతో ఇటీవల ప్రవేశపెట్టబడ్డాయన్నారు. ఫలితంగా కలప వినియోగం 25 శాతం తగ్గిందన్నారు. ఇది పర్యావరణ అనుకూల నిబద్ధతను బలోపేతం చేసిందన్నారు. రెండు కొత్త ఏసీ హియర్స్ వ్యాన్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. ఒక నెల వరకు బూడిదను భద్రపరచడానికి లాకర్‌లతో పాటు బాడీ ఫ్రీజర్ బాక్స్‌లను అందిస్తుందని తెలిపారు. దహన సంస్కారాల కోసం గోకాష్టను స్వీకరించడంతో వంద శాతం హరిత పద్ధతులకు మారినట్టు అయిందన్నారు. స్వర్గ వాటిక నేత్ర దానం కోసం ఎల్‌వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌తో సహకారం ఉందన్నారు. ఈ దాతలకు ఉచిత దహన సంస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. ఎవరూ క్లెయిమ్ చేయని మృతదే హాలకు ఉచితంగా దహన సంస్కారాలు అందిస్తున్నామని తెలిపారు.